# హుస్నాబాద్‌లో పలు విధుల గుండా పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 27 జూలై 2025 పేజీలు : 10




## ధూమపానంలో టీనేజ్‌లు

కాలేజీ కుర్రాళ్ళు సిగరెట్ కు బానిసలైతున్నారు

గత 30 సంవత్సరాల నుండి లేనంతగా సిగరెట్ అమ్మకాలు

నిర్భయంగా పెద్ద వయసు వాళ్ల ముందు కూడా దమ్ము కొట్టుతున్నారు

భవిష్యత్తులో పెరుగనున్న క్యాన్సర్ ఊపిరిదిత్తుల వ్యాధులు

బహిరంగంగా కాకుండా హోటల్ అడ్డాలలో విషము పిలుస్తున్నారు

, పోలీస్ లు చర్యలు తీసుకుంటే అదుపు

తల్లితండ్రులు గమనించవలసిన అవసరం

కాకుంటే యువత రోగాలకు బలి

4

## జిల్లా వ్యాప్తంగా 45 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు



రైతులకు సరిపడా యూరియా, ఎరువుల నిల్వలు అందుబాటులో

రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

4

## మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పనిచేస్తాం

నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాలు చేస్తా

హుస్నాబాద్ లో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తాం

నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే ఏడాది అడ్మిషన్లు ప్రారంభయ్యేలా చేస్తాం

సర్కార్ బడుల్లో చదవండి.... సైకిల్ ను బహుమతిగా ఇస్తా

త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి విద్యార్థులకు 'మోదీ కిట్స్' అందిస్తా

బాగా చదవండి... ఉన్నత ఆశయాలకు చేరుకోండి

హుస్నాబాద్ సైకిళ్ల పంపిణీలో కేంద్ర మంత్రి బండి సంజయ్

10



# హుస్నాబాద్ లో పలు విధుల గుండా పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని పలు విధుల గుండా నడుచుకుంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. డ్రైనేజీ లు , రోడ్లను పరిశీలించారు. గోదంగడ్డ నుండి రెడ్డి కాలనీ వెళ్ళే రోడ్డును పరిశీలించారు. రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 4వ వార్డులోని పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ములుగురి పద్మ, 2వ వార్డులో జాల రాజుకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు పనులు జరుగుతున్న వారిగా బిల్లులు క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత ఉందని మంత్రి దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులతో మాట్లాడారు.. వారి సమస్య పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరపాలని సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు బేస్మెంట్ పూర్తయ్యాయి వారికి



వెంటనే లక్ష రూపాయల కూడా త్వరగా పడుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇసుకకు ఇబ్బందులు లేకుండా రెవెన్యూ, పోలీసులు సమన్వయం చేసుకోవాలన్నారు. మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు వరకు రుణం అందజేస్తున్నట్లు, ఇళ్ల నిర్మాణం వెంటవెంటనే పూర్తి చేయాలన్నారు.

## ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత?

**బీఆర్ఎస్ శ్రేణుల మోహరింపు....**

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు రాష్ట్రంలో రాజకీయ వేడిని రాజేశాయి. ఈ వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎన్ఎస్యూఐ (బొజఎ) కార్యకర్తలు పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేసే అవకాశం ఉందనే సమాచారంతో కొండాపూర్లోని ఆయన నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని పసిగట్టిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేకు మద్దతుగా, కాంగ్రెస్ శ్రేణుల దాడిని అడ్డుకునేందుకు వారు మోహరించారు. కౌశిక్ రెడ్డి నివాసం పరిసరాల్లో పోలీసులు అదనపు బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## నాటు తుపాకుల కలకలం .. స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామం లో పోలీసులు అనుమతులు లేని నాటు తుపాకులను స్వాధీనం చేసుకోవడం కలకలం రేపింది. తాళ్లూరి వెంకటపురం గ్రామంలో చెరువు వద్ద కాపలాదారులైన ఘంటసాల లక్ష్మీనారాయణ, పెద్దిరాజు అనే ఇద్దరు వ్యక్తులు నాటు తుపాకులు కలిగి ఉన్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు జరిపారు. నిందితులనుంచి అనుమతులు లేని రెండు నాటు తుపాకులు, గన్ పౌడర్ ను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నాటు తుపాకీ కలిగి ఉండడంతో ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కల్లూరు పోలీసులు తెలిపారు.

## చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదం ఇద్దరు డీఎస్పీల దుర్మరణం

**నల్గొండ :** చౌటుప్పల్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఇంటెలిజెన్స్ డీఎస్పీ చక్రధర్ రావు, మరో డీఎస్పీ శాంతా రావు దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా గాయపడ్డ మరో అధికారి ప్రసాద్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయన పరిస్థితి విషమంగా వుంది. మృతులు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ ను డీ కొట్టి అవతల వైపు వైపుకు దూసుకువచ్చింది. ఎదురుగా వచ్చిన లారీ కారును కొట్టింది. ఘటనలో ఇద్దరు డీఎస్పీలు . స్పాట్ లో ప్రాణాలు విడిచారు. ఇద్దరు డీఎస్పీల మృతిపై హోంమంత్రి

## డిజిటల్ డిటాక్స్... వన్ మంత్ బ్రేక్!

**హైదరాబాద్ :** 'జబర్దస్త్' పేరు చెబితే తెలుగు ప్రేక్షకులకు ముందుగా గుర్తుకు వచ్చే సెలబ్రిటీలలో రష్మీ గౌతమ్ ఒకరు. ఆ షో యాంకరింగ్ చేయడం ద్వారా ఆవిడ చాలా పాపులర్ అయ్యారు. తన అభిప్రాయాలను సోషల్ మీడియాలో చాలా స్ఫూర్తిగా, నిర్మొహమాటంగా వెల్లడించే రష్మీ గౌతమ్, నెల రోజుల పాటు ఆ సోషల్ మీడియాకు బ్రేక్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.'హలో... నెల రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని (డిజిటల్ డిటాక్స్) నిర్ణయించుకున్నాను. వ్యక్తిగత జీవితంతో పాటు వృత్తిపరమైన అంశాలలోనూ కాస్త 'లో'లో ఉన్నాను (అనుకోనివి జరగడం వల్ల బాధ పడటం కావచ్చు). ఈ టైంలో నేను తీసుకునే నిర్ణయాలను సోషల్ మీడియా ప్రభావితం చేసే అవకాశం ఉంది. అందుకని, బ్రేక్ తీసుకుంటున్నాను. అయితే ఒక్కటి మాత్రం ప్రామిస్ చేయగలను. మరింత శక్తివంతంగా మీ ముందుకు వస్తాను. నేను మునుపటిలా హుషారుగా ఉండటానికి నా ఎనర్జీని మళ్ళీ పొందాలి. నా మీద ఎవరి ప్రభావం ఉండకూడదు. నేను ఎప్పుడూ స్ట్రాంగ్‌గా ఉంటాను. అయితే కొన్ని విషయాలను సరి చేయాల్సిన సమయం వచ్చింది. నేను సోషల్ మీడియాకు కాస్త విరామం ఇస్తున్నా మీ ప్రేమ, అభిమానం ఎప్పుడూ ఇలాగే ఉంటాయని ఆశిస్తున్నాను" అని రష్మీ గౌతమ్ పేర్కొన్నారు.సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకోవడానికి గల కారణం ఏమిటో రష్మీ గౌతమ్ చెప్పారు. అయితే అది పూర్తిగా చెప్పలేదు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో లో ఫేజ్ నడుస్తుందని చెప్పారు. అది ఏమిటనేది చెప్పలేదు. దాంతో రష్మీకి ఏమైంది? ఉన్నట్టుండి ఎందుకీ నిర్ణయం తీసుకుంది? అని ఫ్యాన్స్ ఆలోచిస్తున్నారు. ఆవిడ బ్రేక్ ఇచ్చింది సోషల్ మీడియాకు మాత్రమే. టీవీ షోలకు కాదు. ప్రతి వారం 'జబర్దస్త్'లో రష్మీ గౌతమ్ సందడి కంటిన్యూ అవుతుంది. అయితే ఆ ఎపిసోడ్ డ్రస్ తో దిగిన ఫోటోలను ఆవిడ సోషల్ మీడియాలో షేర్ చేయరు, అది అసలు విషయం. సోషల్ మీడియాలో చేసే కామెంట్లు ఆవిడ దృష్టి వరకు వెళ్లవు. సో కాల్డ్ సోషల్ మీడియా నెగెటివిటీకి రష్మీ గౌతమ్ దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యారు.

## ప్రొఫెసర్ ఎంత పనిచేశాడో...

**హైదరాబాద్ :** హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన పొరపాటుతో 138 మంది విద్యార్థులు తమ చివరి సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సబ్జెక్టు జవాబు పత్రాలను తప్పు ప్రశ్నపత్రంతో దిద్దడమే దీనికి కారణం. ఓ విద్యార్థి ఫిర్యాదుతో తప్పును గుర్తించిన అధికారులు, సరిచేసిన ఫలితాలను ప్రకటించారు. దీంతో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు, అయితే ప్రొఫెసర్ నిర్లక్ష్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతు అంత్యక్రియలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట జూలై26 (ప్రజా జ్యోతి):** తొగుట మండల కేంద్రంలో శుక్రవారం మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండారి మహేష్ అంతిమయాత్రలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే వారితోపాటు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అక్కం స్వామి, రేపాక తిరుపతి, పాగల కొండల్ రెడ్డి, భూస నిరంజన్ రెడ్డి, కొంగరి నర్సింలు, మధు, బాల మల్లు,ముక్కెర కనకయ్య, భరత్, ప్రవీణ్, పబ్బతి మల్లారెడ్డి, రామస్వామి, నరసింహారెడ్డి, దుద్దెడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులు దేశ సేవకు పునరంగితం కావాలి



**హుస్నాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి):**హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మై భారత్ మీరా యువ భారత్ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని ఉపన్యాస పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖ సంఘ సేవకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు దేశ సేవకు పునరంకితం కావాలని అన్నారు. దేశం కోసం వీర మరణం పొందిన సైనికులను స్మరిస్తూ వారి చేసిన సేవలను కొనియాడారు. వీర జవాన్ల త్యాగాలు మరవరాని అని పేర్కొన్నారు. జవాన్లకు పాదాభివందనాలని అన్నారు. దేశ రక్షణలో జవాన్ల పాత్ర కీలకమైనదని అన్నారు. కార్గిల్ విజయ్ దివాసును దేశంలో ప్రతి ఒక్కరు సైనిక బలగాలకు వందనాలు తెలుపాలని విద్యార్థులు అంతా కూడా జాతీయ భావాలు దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులు యువత పునికి పుచ్చుకోవాలని దేశసేవ అంటే మాతృభూమికి సేవగా సైనికులను కొనియాడారు. మనం స్వేచ్ఛగా స్వతంత్రంగా ఉంటున్నామంటే దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికులే అని పేర్కొన్నారు. నేటి యువత భావితరాలకు సైనికులను స్ఫూర్తి దాతలని ఆయన పేర్కొన్నారు వీర జవాన్లు పొందిన సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారి సేవలను కొనియాడారు. తదనంతరం ప్రత్యేక అధికారిని రాగుల మమత యాదవ్ ను శాలువతో సత్కరించడం జరిగింది. ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి రక్షిత ద్వితీయ బహుమతి రజిని వ్యాసరచన పోటీలు ప్రథమ బహుమతి సాహితీ, ద్వితీయ బహుమతి వైష్ణవి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని రాగుల మమత యాదవ్ వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు రాష్ట్రస్థాయి యువజన అవార్డు గ్రహీత దొమ్మాట రాజు, ఉపాధ్యాయురాలు బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై అపోహాలు వీడండి..

- నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు
- సదాశయ ఫౌండేషన్
- నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం అందజేత

**చిన్నశంకరంపేట( ప్రజాజ్యోతి)** నేత్రదానంపై అపోహాలు వీడి, ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రదాన కార్యదర్శి చోడవరం లింగమూర్తి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా చందంపేట గ్రామానికి చెందిన అప్పాలశెట్టి గాండ్ల కాశీపతి ఈ నెల 15న అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం వారి నివాసంలో నేత్రదాత సంస్మరణ సభను, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రదాన కార్యదర్శి చోడవరం లింగమూర్తి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి మృతునికి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్రదానం, అవయవ, దేహదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ పెద్ద మరణించిన విషాదంలో కూడా నేత్రదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అనంతరం మృతుని కుమారుడు కోడలు జగన్



వీణ,కూతురు జయశ్రీ,అన్నపూర్ణ, అల్లుడు కూతురు లక్ష్మణ్ భవాని గార్లకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జూపల్లి నరేష్ గారు,కోశాధికారి చోడవరం పరమేశ్వరు గారు,రాష్ట్ర నాయకులు ,నాగభూషణం గారు, ప్రభులింగం గారు,బాల నాగేశ్వర్ గారు పబ్బ పరమేశ్వర్ గారు, సుంకరనేని శంకర్ గారు, వనపర్తి రాజలింగం గారు, అధ్యాపకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లకు నోటీసులకే పరిమితమైన పంచాయితీ అధికారులు.







- అక్రమ నిర్మాణాన్ని తెలిసిన కూడా చర్యలు తీసుకొని పరిస్థితి.
- జిల్లా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమేలా.
- ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామంలో శ్రీ రఘునాథ్ డెవలపర్స్ వెంచర్ ప్రహరీ గోడ అనుమతులు లేకుండానే భారీ ప్రహరీ గోడ నిర్మాణం ఏర్పాటు చేశారు. ఈ ప్రహరీ గోడకు అనుమతులు లేవని తెలిసినా నమ మాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.శ్రీ రఘునాథ డెవలపర్స్ పేరుతో సర్వే నంబర్లు 194, 196, 16, 92లలో గేటెడ్ కమ్యూనిటీగా ప్రహరీ నిర్మాణం, రోడ్ల అభివృద్ధి చేపడుతున్నారు. ఈ భూముల్లో పలు ప్రభుత్వ నియమావళులు ఉల్లంఘిస్తూ అక్రమంగా మట్టి తరలింపు, నాళాల కబ్జా చేపడుతున్నారు. గ్రామ పరిధిలోని రైతుల పొలాలకు వెళ్లే మార్గాలను కూడా మూసివేయడం వల్ల స్థానిక రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వెంచర్కు సంబంధించి ఫైనల్ లేఔట్ అనుమతి లేకుండానే ఆకర్షణీయంగా రంగురంగుల బ్రోచర్లు ముద్రించి ప్లాట్లు అమ్మకాలు జరుగుతున్నాయి. ఇవన్నీ తెలిసిన పంచాయతీ అధికారులు ఈ వెంచర్ పై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికార అనుమతులు లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గతంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులు కూల్చివేతలు జరిపినప్పటికీ, మళ్లీ అదే తీరు కొనసాగుతోంది. ప్రజలకు నష్టం కలిగించే ఈ విధమైన అక్రమ ప్రాజెక్టులపై వెంటనే విచారణ జరిపి, పనులను నిలిపివేయాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు. 5,6 రోజుల్లో రోజుల్లో అక్రమ నిర్మాణాలు తొలగిస్తామన్న ఎంపీఓ సైలెంట్ మండల పంచాయతీ అధికారి శ్రీనిధి రఘునాథ్ డెవలపర్స్ వెంచర్లో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయడం నేరమని రెండవ నోటీసు వెంచర్ యజమానులకు జారి చేశారు. నోటీసు జారీ చేసిన రోజు మాట్లాడుతూ వెంచర్ యజమానులు అనుమతులు లేకుండా నిర్మించిన ప్రహరీ కూడా వారంతట వాళ్ళు కూల్చివేయకపోతే 5,6 రోజుల్లో మూడవ నోటీసు జారీ చేసి అక్రమ నిర్మాణాలు తొలగిస్తామన్నారు. నేటికీ పది రోజులైనా పట్టించుకోని మండల జిల్లా పంచాయతీ అధికారులు. ఇకనైనా మండల అధికారులతో పాటు జిల్లా అధికారులు నిర్లక్ష్యం వీడి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నాను. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు జర భద్రం

: ఎస్సై సుజిత్




**న్యాల్కల్ జులై 26(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్సై సుజిత్ మాట్లాడుతూ...గత 4-5 రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హద్నూర్ ఎస్సై డి.సుజిత్ మండల ప్రజలను కోరారు. మరో రెండు రోజులు కూడా భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరు ఉండరాదని సూచించారు. పరివాహ ప్రాంతాల్లో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని తెలిపారు. మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాగులు, చెరువులు, కుంటలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాటి వద్దకు వెళ్ళ వద్దని, దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను హెచ్చరించారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు వెళ్లొద్దని, పశువులను కూడా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు గాని, అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేస్తే సహాయాన్ని అందిస్తారని దీనికి ప్రజలందరు సహకరించాలని ఎస్సై సుజిత్ కోరారు.

## మల్లెపల్లిలో నర్సరీ నీ పరిశీలించి మొక్కలు నాటిన ఎంపీడీవో సత్తయ్య.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో శనివారం హరితహారం నర్సరీని సందర్శించి కమ్యూనిటీ స్థలంలో పెట్టిన మొక్కలను చూసి ఎంపీడీవో సత్తయ్య మరికొన్ని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారానికి ముక్కలు సిద్ధం చేయాలని అన్నారు. ఈతముక్కలు అద్భుతంగా పెంచినందుకు పంచాయతీ కార్యదర్శికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీవో వీరప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కూలీలు ఉన్నారు.

## బస్సు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**సిర్గాపూర్ జులై 26(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పొట్పల్లి గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని విద్యార్థులు శనివారం ఖేడ్ ఆర్టీసీ అధికారులను కోరారు. గతేడాది మా గ్రామమైనటువంటి విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో సిర్గాపూర్, ఖేడ్ పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కావున అధికారులు స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ధూ మాపానంలో టీనేజ్‌లు

## 13 నుండి 16 వరకు దమ్ము కొడుతున్నారు

**కాలేజీ కుర్రాళ్ళు సిగరెట్ కు బానిసలైతున్నారు,,,,,**
**గత 30 సంవత్సరాల నుండి లేనంతగా సిగరెట్ అమ్మకాలు,,,,,**
**నిర్భయంగా పెద్ద వయసు వాళ్ల ముందు కూడా దమ్ము కొట్టుతున్నారు,,,,**
**భవిష్యత్తులో పెరుగనున్న క్యాన్సర్ ఊపిరిదిత్తుల వ్యాధులు,,,,,**
**బహిరంగంగా కాకుండా హెూటల్ అడ్డాలలో విషము పిలుస్తున్నారు,,,,,**
**, పోలీస్ లు చర్యలు తీసుకుంటే అదుపు,,,,,**
**తల్లితండ్రులు గమనించవలసిన అవసరం,,,,**
**కాకుంటే యువత రోగాలకు బలి**

**ప్రజా జ్యోతి రామాయంపేట జూలై 26:** సిగరెట్ కాల్చని వాడు దున్నపోతును అన్న గురజాడ గారు రాసిన కన్యాశుల్కంలో గిరీశం అంటాడు అతడు తన తప్పులను మాట్లాడుకుంటూ తప్పించుకోవడం నిజంగా సిగరెట్టు ధూమపానం సేవిస్తే చిన్న వయసులోనే క్యాన్సర్ ఊపిరితిత్తుల వ్యాధి సోకడం జరుగుతుందని సిగరెట్ పెట్టపై ఆరోగ్యానికి హానికరం క్యాన్సర్ వస్తుందని ప్రభుత్వం ప్రకటించిన గత సమాజంలో తక్కువ శాతం మంది 40 సంవత్సరాల పై పడ్డవారు సేవించడం జరుగుతుండేది అడపాదడపా కొందరు ఆకతాయిలు చాటుగా మాటుగా కుర్రతనంలో కాల్చడం తర్వాత పెద్దల మాటలకు గురువుల మాటలకు విలువ మానేసేవారు ప్రస్తుతం పెద్దలు గురువులు పోలీసులను కూడా ఖాతరు చేయని టీనేజీ కుర్రాళ్ళు బహిరంగంగా సిగరెట్ దమ్ము కొడుతున్నారు 13 సంవత్సరాల నుండి సంవత్సరాల వరకు వయస్సు వారు తప్పనిసరిగా ప్రతిరోజు సిగరెట్టు వాడకం చేస్తున్నారు హెూటలలో అడ్డాలుగా ఏర్పరచుకొని ఎటువంటి సంకోచం లేకుండా ఎవరు ఉన్నా ముందు కనిపిస్తున్న పెద్దలను ఏమాత్రం ఖాదర్ చేయకుండా తమకు నచ్చిన సిగిరెట్లు తీసుకొని మూకుమ్మడిగా దమ్ము కొడుతున్నారు వారు ఏదో వ్యాపారం చేసేవారు. కానీ బయట పనిచేసే వారు కానీ కాదు కాలేజీ స్కూల్ విద్యార్థులే కాలేజీకి వెళ్లేముంది. మొదటగా సిగరెట్టు తీసుకొని సేవనం తర్వాతనే కాలేజీకి వెళ్తున్నారు.ఇలా కొన్ని వందల మంది విద్యార్థులు ధూ మాపానం ఉచ్చులో పడి ఈ వ్యసనానికి చిన్న వయసులోనే అలవాటు పడుతున్నారు. స్టైల్ కోసం అని అని మొదట్లో స్నేహితుని కోసమా తోటి విద్యార్థి కోసము ధూమపానాన్ని చేసుకున్న తర్వాత చైన్ సిస్టం లాగా ఇతడు మరికొందరితో కలిసి సిగరెట్ల కోసం ఇతరులను బలి చేయడం కనిపిస్తుంది.వంతుల వారిగా సిగరెట్లు వాడకం అవసరం ఉంటే అమ్మకం వారి దగ్గర ఉద్దెర పెట్టి మరి తాగడం కనిపిస్తున్నది ఇవి ఎక్కడో ఎవరో చెప్పినవి కాదు ప్రతి ఒక్క పెద్ద మనిషి ముందు ప్రతిరోజు జరిగే తతంగం



భారతదేశంలో 20 20 విజన్ ప్రపంచంలో లేని యువతరం శాతం ఉన్నదని వారి ద్వారా ఎంతో అభివృద్ధి దేశంలో నూతన ఆవిష్కరణలు జరుగుతాయని నాయకులు మేధావులు కలలు కన్నా ఈ యువత వాతావరణం చూస్తుంటే మునుముందు ఆస్పత్రులకి అంకితం అయ్యే పరిస్థితి కనిపిస్తుందని పరిశీలకులు అంటున్నారు.గత సంవత్సరాల క్రితం పోలీసులు బహిరంగంగా కానీ ధూమపానం చేస్తే జరుమానవేయడం శిక్షించడం. జరిగేది. అలాంటి సంఘటనలు ఏర్పడకపోవడం ప్రతిదీ సిసిటీవీలో కవర్ చేస్తుండడంతో ప్రత్యక్షంగాచర్యలు తీసుకోకపోవడం టీనేజీ యువత ధూమపానం గంజాయి వైపురు రు ప్రయాణిస్తున్నారని అంటున్న రు. తల్లిదండ్రులు తమ పిల్లలను పట్టించుకునే సమయం లేకపోవడం విచారకరం.కనీసం ఇటువంటి అలవాట్లలో పోవుతున్నారు కూడా తెలుసుకోలేని పరిస్థితి కొనసాగుతుంది.చేతులు కాలినాక ఆకులు పట్టుకొని లాభమేమి టీనేజి పిల్లల వైపు తల్లిదండ్రులు తప్పనిసరిగా పెట్టవలసిన అవసరం ఉందని పరిశీలకులు అంటున్నారు.పాఠశాలల్లో కాలేజీలలో చదువు చెప్పే గురువులకు బయట జరుగుతున్న బాగోతం ఎలా తెలుస్తుంది గ్రహించిన గురువులకు ఏమాత్రం కూడా విలువఇవ్వని విద్యార్థుల వైపు వారు చూచి భయపడుతున్నారు ముఖ్యంగా తల్లిదండ్రులు ఇంటి పెద్దవారు విద్యార్థులను టీనేజీ యువతను జాగ్రత్త చూపి భయం చెప్పి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది పోలీసులు కూడా ఇలాంటి టీనేజీల్లో దమ్ముకొట్టి అడ్డాలపై నిగా పెట్టి ఇలాంటి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సామాజిక పరిశీలకులు చెప్తున్నారు అంతేకాకుండా బహిరంగంగా మైకుల ద్వారా వాట్సాప్ ల ద్వారా కూడా ఇలాంటి వారిని హెచ్చరిస్తూ ఉంటే భవిష్యత్ యువతను కాపాడిన వాళ్ళం అవుతాము

# చాకరిమెట్ల దేవాలయంలో కొడకంచి బ్రదర్స్ అన్నదాన వితరణ

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:**దఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో ప్రతి శనివారం




శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ కొడకంచి సత్య గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి రవీందర్ గౌడ్,కొడకంచి నర్సింలు గౌడ్,లు అన్నదాన వితరణ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అదేవిధంగా ఈ సంవత్సరం కూడా శ్రావణమాసం మొదటి శనివారం కూడా అన్నదాన వితరణ భక్తులందరికీ ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ప్రసిద్ధిగాంచిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న విషయం తెలిసిందే,ఈ సందర్భంగా కొడకంచి బ్రదర్స్ మాట్లాడుతూ చాకరిమెట్ల పుణ్యక్షేత్రంలో ప్రతి శనివారం శ్రీ సహకార ఆంజనేయ స్వామి దీవెనలతో భక్తులందరికీ అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం తాము అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు.శ్రీ సహకారాం ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి తమ వంతు సహకారం తప్పకుండా ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కొడకంచి శివప్రసాద్ గౌడ్,బుర్ర సాయి కిరణ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## బోనాల పండుగకు గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం, దోమడుగు, అనంతారం గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం రోజు గ్రామ యువకులు ,ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బోనాల పండుగా తెలంగాణ సంస్కృతి ప్రతీక. అమ్మవారికి బోనం సమర్పించడం శతాబ్దాల పరంపర అని గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ సంప్రదాయాలను నిలబెట్టుకుంటూ ఇలా బోనాల పండుగలు నిర్వహించుకుంటున్నామని సమాజంలో ఐక్యత, శాంతి, శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థిద్దాం," అని తెలిపారు.

## ధ్వంసమైన రహదారిపై బీజేపీ నేతల ఆగ్రహం

**-జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఇంద్రేశంలో నిరసన.**

**- వెంటనే రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్**




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు నుంచి దౌల్తాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా బురదమయమై, వాహనదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి శనివారం రోజు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలతో కలిసి ఇంద్రేశం గ్రామ పరిధిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా రహదారుల పరిస్థితులు మాత్రం మారడం లేదు అని. పటాన్ చెరు నుంచి దౌల్తాబాద్ దాకా ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. భారీ వర్షాల తర్వాత ఈ మార్గం మృదుత్వంగా మారిపోయింది. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో నిత్యం వాహనదారులకు ప్రమాదాలు ఎదురవుతున్నాయని, ఇప్పటికే పలువురు గాయపడ్డ ఘటనలు ఉన్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. రహదారి పరిస్థితిపై ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆమె మండిపడ్డారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ధ్వంసమైన రహదారులను పునరుద్దించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి .జిన్నారం మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సమక్షంలో రవితేజ రెడ్డి జన్మదిన వేడుకలు







**ప్రజా సేవలో యువత ముందుండాలి**

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

కొల్చారం (ప్రజాజ్యోతి) మండల టిఆర్ఎస్ యువత ఐకాన్ లీడర్ రవితేజ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి హైదరాబాద్ స్వగృహంలో రాష్ట్ర నాయకులు కంటా తిరుపతిరెడ్డి తో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా యువత అధ్యక్షులు సంతోష్ రావుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో అంచలంచలుగా పార్టీలో రాణించాలని రవితేజ రెడ్డిని అభినందించారు యువతకు పూర్తిగా నిలవాలని సూచించారు. మండలంలో పార్టీని మరింత ముందుకు నడిపించేందుకు యువత సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. మండలం నుండి హైదరాబాద్ కు వివిధ వాహనాల్లో మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా తో పాటు మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ కుమార్, చిన్నగన్ పూర్, రంగంపేట సొసైటీల వైస్ చైర్మన్లు పిల్లెల రాజా గౌడ్, మోత్కు మల్లేశం, బాగారెడ్డి, సాయిబాబా గౌడ్, ఇంద్రసేనారెడ్డి, వేమారెడ్డి, కాశీనాథ్, ఎల్లేశం, మురళి గౌడ్, రాజా గౌడ్, దొడ్డ ఆంజనేయులు, ఆరే రవీందర్, సోమ నర్సింలు, పుల్లబోయిన మల్లేశం, శ్రీకాంత్, ప్రశాంత్, సురేష్ గౌడ్, చిట్కుల సురేష్, నాగరాజు గౌడ్, ఆర్ఆర్ రాజు, కుమ్మరి వెంకటేశం, షాదుల్లా, బోయిని జీవయ్య, మాజీ ఎంపిటిసి ఆదం ఎల్లయ్య మరియు రవితేజ రెడ్డి మిత్ర బృందం తరలి వెళ్లి పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 45 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

**రైతులకు సరిపడా యూరియా, ఎరువుల నిల్వలు అందుబాటులో**

**రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**తూప్రాన్ ప్రజాజ్యోతి జూలై 26** తూప్రాన్ మున్సిపల్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీ మరియు ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రైతు అగ్రోస్ సేవా కేంద్రమును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 45 వేల కుటుంబాలు కొత్త రేషన్ కార్డులు మరియు కొత్త కుటుంబ సభ్యుల చేరిక ద్వారా లబ్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం ముందు చూపుతో వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల రేషన్ ఒకేసారి అందించడం జరిగిందన్నారు. ఈరోజు ప్రభుత్వం అందించిన సన్న బియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సంతోషంగా ఉపయోగించుకుంటున్నారని, ప్రజా పాలన గ్రామ సభలో సపరేటుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ కూడా అర్హత మేరకు అందించడం జరిగింది అన్నారు. మీ సేవలో చేసుకున్న దరఖాస్తు లను కూడా పరిగణలోకి తీసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా ఎంక్వైరీ నిర్వహించి అర్హత ఉన్నవారికి ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులలో పేర్లు చేర్చే ప్రక్రియ జరిగిందన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఉఅనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ను ఆయన పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని,కలెక్టర్ స్పష్టం చేశారు. రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉంచామని ఎక్కడా కొరత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లా వ్యాప్తంగా ఎరువుల పురుగు మందుల దుకాణాలను రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంతో జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ సంబంధిత రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 26** నర్సాపూర్ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రంలో శ్రీ సరస్వతి రాయరావు మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజు ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను తన సొంత నిధులతో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఇప్పటివరకు కళాశాలలో మంచినీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మంచినీటి సమస్యను తీర్చిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు కుడా విద్యార్థులకు మంచి బోధనలు అందించాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఉపాధ్యాయులకు సూచించారు.

## రైతులు పొలాల్లో వేసే ఎరువులను పిచికారీలను వాయిదా వేసుకోండి

**జిల్లా వ్యవసాయాధికారి దేవకుమార్**



**మెదక్ (ప్రజాజ్యోతి) 26 జూలై:** బంగాళాఖాతంలోని అల్పపీడనదోని ప్రభావంతో ప్రస్తుతం గత నాలుగు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలు మరో నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం వున్న నేపథ్యంలో జిల్లా వ్యవసాయ శాఖా అధికారి కే. దేవ్ కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. ఎక్కువ వర్షాలు కురిసిన క్షేత్రాల నుండి పొలాల నుండి మురుగు నీటిని వీలైనంత తొందరగా తీసివేయాల్సి ఉంటుందన్నారు. రాబోవు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే నేపథ్యంలో రైతులు పొలాల్లో ఎరువులను మరియు పురుగుమందుల పిచికారిని మరియు పై పాటుగా వేసేటువంటి ఎరువులను తాత్కాలికంగా వాయిదా వేయాల్సిందిగా కోరారు. ముఖ్యంగా భారీ వర్షం ఉన్న ప్రాంతాలలో మురుగునీరు త్వరగా పోయే విధంగా కాలువలను అయిన మడుల నుండి నీటిని వెంటనే తీసి మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి వర్షాలు తగ్గిన తర్వాత నాట్లు వేయని రైతులు నాట్లు వేసుకోవడానికి ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఉరుములు మరియు మెరుపులతో కూడిన విద్యుత్ తీగలను గాని చూసుకొని పొలాల్లో తిరగాలని మోటర్ స్టార్టర్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే విధంగా చెట్ల కింద నిలబడరాదు మరియు పశువులు మేకలు గొర్రెలను చెట్ల కింద ఉంచరాదని తెలిపారు. ముఖ్యంగా వర్షాలు ఎక్కువ కురిసిన నేపథ్యంలో పొలాల గట్ల వెంబడి నడిచేటప్పుడు విష సర్పాలు విష కీటకాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాదికారి దేవకుమార్ సూచించారు.

# ఆసక్తి ఉంటేనే అన్నిటిని సాధించగలుగుతాము

ఎనర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి.

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:** చదువులపై ఎంతో ఆసక్తి కనబరిస్తేనే జీవితంలో దేనినైనా సాధించగలుగుతామని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు.తన స్వంతంగా రూ.60 వేలతో శివ్వంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100 ఎల్పీఎచ్ మినరల్ వాటర్ ప్లాంటును ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మిమ్మల్ని ఎంతో కష్టపడి తల్లిదండ్రులు చదివిస్తున్నారని,శ్రద్దగా విని చదువులలో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే కాకుండా సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం అందుకుంటారని ఆయన సూచించారు.శివ్వంపేట కళాశాల నుండి అత్యుత్తమ ఫలితాలను సాధించి, మాకు కానుకగా అందించాలని ఆయన అన్నారు. కళాశాలలో 90 శాతం మందిమి విద్యార్థినిలము చదువుకుంటున్నామని, మరుగుదొడ్ల సమస్య, కాలేజీ ఇరుకు గదులతో ఇబ్బందులు పడుతున్నామని కాలేజీ సెకండ్ ఇయర్ విద్యార్థి నునావత్ పూజ రాజిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే రాజిరెడ్డి స్పందించి ఒక వారం రోజులలోనే కాలేజీ విద్యార్థులకు మరుగుదొడ్ల సమస్య తీర్చుతామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పక్క భవనం నిర్మించి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. లిలి మా తల్లిదండ్రుల పేరిట వాష్ రూములు నిర్మిస్తా... నవీన్ గుప్త. లిలి కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న వాష్ రూముల సమస్యను తన స్వంతంగా



తీర్చుతానని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు.ఆవుల రాజిరెడ్డి ఆదేశాలతో తన తల్లిదండ్రులైన స్వర్గీయ పులిమామిడి అంజమ్మ,మల్లేశం గుప్త పేరిట నెల రోజులలో కాలేజీలో వాష్ రూములు నిర్మించి ఇస్తానని నవీన్ గుప్త కళాశాల విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారావు, నవీన్ గుప్త, కమలపూల్ సింగ్, వారాల గణేష్, రాఘవరెడ్డి ,సుధీర్, నారా గౌడ్, వంజరి గౌరీ శంకర్, కమలయ్య గారి వెంకటేష్, ఇసారపు రాజుగౌడ్,ఇసారపు శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రాథోడ్, బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, మెతుకు మల్లేష్, బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, మహేష్, హితేష్, కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా కల్లూరి హనుమంతరావు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:**దతెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్నూరు కాపు బాంధవుల అభివృద్ధి కోసం కల్లూరి హనుమంతరావు కృషి చేస్తున్న విషయం తెలిసిందే. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కల్లూరి హనుమంతరావు పాత్రను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా



మునురుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమితులైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం నియమ నిబంధనలకు,రాష్ట్ర కమిటీ ఆదేశాలను సారం మున్నూరు కాపుల సంక్షేమం, ఐక్యత, గురించి పాటుపడతా నని,సమాజంలోని బహుజన కులాలతో ఐక్యతగా ఉంటూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘం ఏ కార్యక్రమం నిర్వహించిన విజయవంతానికి కట్టుబడి పని చేస్తానని కల్లూరి హనుమంతరావు అన్నారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి సన్మానించిన ముస్లిం మైనారిటీలు సోదరులు.

**కల్హే ర్ /నారాయణఖేడ్ 26.జూలై. టప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో ని ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినందుకు శనివారం ముస్లిం సోదరులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో పులమాలతో వంటి ముస్లిం మైనారిటీల అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పించాలని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తహేర్ అలీ, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, మైనోద్దీన్ ఖురేషి, యాదుల్ ఖురేషి, ఘఫ్ఫార్, గౌస్ చిష్తీ, వజీద్, రషీద్, యూసుఫ్, షరీఫ్ తదితర ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## కరెంట్? విషయంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**విద్యుత్తు శాఖ ఎస్?ఈ నారాయణ నాయక్?**



మెదక్ (ప్రజాజ్యోతి )ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడం, ఈదురుగాలులు వీస్తున్నందున కరెంట్ విషయంలో రైతులు, ఇతర విద్యుత్తు వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్? ఇంజనీర్? (ఎస్?ఈ) నారాయణ నాయక్? శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా పట్టణాలు, గ్రామాల్లోని ఇళ్ళల్లో, పొలాల వద్ద కరెంట్? పరికరాలను తడిచేతితో తాకరాదన్నారు. అలాగే కరెంట్? పోల్స్?ను కూడా ఎవరూ ముట్టుకోవద్దని ఎక్కడైనా కరెంట్? తీగలు తెగిపడితే వెంటనే ఆ ప్రాంతంలోని ఆఫీస్?, లైన్?మన్?, ఏఈలకు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని అయన కోరారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి



**ఆందోలు, జూలై 26, (ప్రజా జ్యోతి):** పార్టీ కార్యకర్త ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ శనివారం పరామర్శించారు. ఆందోల్ నియోజకవర్గానికి చెందిన ఆటో యూనియన్ సభ్యుడు మొగులయ్యకు జరిగిన ప్రమాదంలో వెన్నెముక విరిగింది. విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అధైర్యపడవద్దు అని, ఏదైనా అవసరం ఉంటే తనను సంప్రదించాలని అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ నేతలు జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సాయికుమార్, కౌన్సిలర్ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి శరత్,,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 25:** మండల కేంద్రమైన శివ్వంపేటలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అధికారి,ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ శరత్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను, వైద్యాధికారి,సిబ్బంది హాజరు రోజువారీగా పేషెంట్లు ఎంతమంది వస్తున్నారనీ స్థానిక వైద్యాధికారులను చెల్లిన మందులపై అక్కడ ఉండటంపై స్థానిక వైధ్యాధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఆకస్మిక సందర్శనలో మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్,ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీరామ్,డిప్యూటీ డిఎంహెచ్ వో సృజన, ఎమ్మార్వో కమలాద్రి చారి,మండల వైద్యాధికారిని సాయి సౌమ్య,వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు

వర్షాలు వరదల పై అధికారులతో సుదీర్ఘ చర్చ

ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ శరత్



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) జిల్లాలో తుఫాను వలన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో మైపాల్ , సంబంధిత వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాలు, వరదలు, రైతులకు ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచడం తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అధిక శాతం వర్షాలు కురుస్తున్నాయని, జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరీ బ్రిడ్జిలు పొంగి ప్రవహిస్తాయని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శిధిలవస్థకు చేరుకున్న ఇండ్లు పడిపోయే ప్రమాదం ఉందని అటువంటి ఇండ్లలో నివసించే ప్రజలను ముందస్తుగానే ఖాళీ చేయించి పునరవాస కేంద్రాల ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆస్తి నష్టం, పంట నష్టం, ఏమైనా జరిగితే ప్రభుత్వానికి నివేదిక తయారు చేయాలన్నారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మండల ప్రత్యేక అధికారులు చెరువులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎరువులు పురుగుల మందు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, లక్ష్యాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ధీటుగా ఎదుర్కొనేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. అలాగే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ సమన్వయంతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు సమృద్ధిగా ఎరువులు పురుగుల మందులు అందే విధంగా చూడాలన్నారు. ప్రకృతి విపత్తులు వలన ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణ అక్షరం జరగకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్డీఓ మహిపాల్ తో పాటు ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు. ప్రత్యేక అధికారి పరిశీలన జిల్లాలోని పలు ప్రాంతాలను ప్రత్యేక అధికారి పరిశీలించారు. నర్సాపూర్ రాయారావ్ చెరువును, రైలాపూర్ చెరువును పరిశీలించి వరద ఉధృతి పై ఆరా తీశారు. శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.

# ఘనంగా మైనారిటీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**రాయికోడ్ జూలై 26 (ప్రజా జ్యోతి)** రాయికోడు గ్రామ మైనారిటీ అధ్యక్షుడు మక్సూద్ భాయ్ జన్మదిన సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు వరం వైస్ చైర్మన్ తుకారం, ఏం సంగమేశ్, సందీప్ స్వామి, రవి, ఆరిఫ్,రమేష్, ఇస్మాయిల్, కుమార్ తదితరులు ఉన్నారు.

# హామీలు అమలు చేసేదే కాంగ్రెస్ సర్కార్

ఎటీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:** ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేదే కాంగ్రెస్ సర్కార్ నైజమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పిల్లుట్ల, తిమ్మాపూర్, చిన్నగొట్టిముక్కుల, పాంబండ, కొంతాన్ పల్లి,శబాష్ పల్లి, దొంతి, శివ్వంపేట గ్రామాలలోని 18 లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన 7,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నవీన్ గుప్త నివాసంలో శనివారం అందజేశారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సకాలంలో అందించి ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రామరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతారావు, కమలపూల్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,వారాల గణేష్, కముటయ్యగారి వెంకటేష్, దావుద్, బిస్మింద అంజయ్య, దేవనబోయిన కృష్ణ, ఒరే మల్లేష్, ఇసారపు రాజుగౌడ్, శబాష్ పల్లి అయ్యగారి యాదగిరి, రాచపల్లి బిక్షపతి,రాఘవరెడ్డి, మురళీ గౌడ్, కాముని శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్ల పెంపకంతో అత్యధిక ఆదాయం

మెదక్ ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు



కొల్చారం (ప్రజాజ్యోతి )ఈత చెట్ల నుండి కల్లు తీయడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చునని మెదక్ ఎక్సైజ్ సీఐ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. శనివారం నాడు మండల పరిధిలోని ఎనగండ్ల శివారులో దామర చెరువు కట్టపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న వనమహోత్సవంలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మెదక్ ఆధ్వర్యంలో గౌడ సంఘం సభ్యులతో కలిసి 1 వెయ్యి ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈత మొక్కలను పెంచడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఈత కల్లు, బెల్లం, మరియు పండ్లు వంటి ఉత్పత్తులను పొందవచ్చు. వీటితో పాటు, ఈత చెట్ల నుండి వచ్చే ఆకులు, కాండం మరియు ఇతర భాగాలను కూడా వివిధ అవసరాలకు ఉపయోగించవచ్చు అన్నారు. ఈత ఆకుల వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని ఆయుర్వేదం నుండి ప్రత్యామ్నాయ వైద్యం వరకు వివిధ వైద్య పద్ధతులలో ఉపయోగిస్తారు. ఈత ఆకులు చర్మ సంరక్షణ, జుట్టు సంరక్షణ, జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మరియు ఇతర అనేక సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయన్నారు. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం...... ఈత ఆకులు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అజీర్తి మరియు మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాను సింగ్, హెడ్ కానిస్టేబుల్ సర్దార్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, గౌడ సంఘం సభ్యులు శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ కిష్టగౌడ్, నవీన్ గౌడ్, నాగరాజు గౌడ్, నారాయణ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులలో పఠనాసక్తి పెంచాలి

ఎజిల్లా విద్యాధికారి రాధాక్రిష్ణ



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:** శివ్వంపేట మండలంలోని దొంతి కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో పఠనాసక్తి పెంచాలి అని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు,గణితం,ఇంగ్లీషు సబ్జెక్టుల్లో బేసిక్స్ బోధించడం ముఖ్యమని తెలిపారు.గణితంలో 5 వ తరగతి వరకు ప్రతీ విద్యార్థికి కనీసం 9 ఎక్కాలు నేర్పించాలని తెలియజేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. యఫ్.యల్.యన్ లో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు,వాటి నిర్వహణ తప్పనిసరిగా చేయాలని విద్యార్థులలో పఠనాసక్తి పెంచాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,,

ఎఅత్యవసర పరిస్థితుల్లో 100,లేదా 112 ,కి డయల్ చెయ్యండి,
ఎఎస్సై మధుకర్ రెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శివ్వంపేట మండల ప్రజలు చెరువులు కుంటల వద్దకు ఎవ్వరూ కూడా వెళ్ళొద్దని ఎస్.ఐ మధుకర్ రెడ్డి అన్నారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ,,శివ్వంపేట మండల ప్రజలకు పలు సూచనలు చేశారు, ఖిఅత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ఖివాహన దారులు అతి వేగంగా వాహనాలను నడపరాదు, ఖిస్కిడ్ అయ్యి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున అతి వేగంగా వాహనాలను నడపరాదు. ఖిప్రమాద కారణాల దృష్ట్యా ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు,చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు. ఖిరైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలి. ఖివిద్యుత్ స్తంభాలను గాని,వైర్లను కానీ చేతులతో తాకరాదు. ఖినీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు. ఖివాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి,ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. ఖిశిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, ఖితడిగా ఉన్న కరెంట్ పోల్స్,ఎలక్ట్రిక్ వైర్స్ తాకవద్దని,గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దు ఎస్సై మధుకర్ రెడ్డి అన్నారు,అత్యవసర సమయంలో డయల్ 100,లేదా 112 కు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు,

# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక జూలై 26** :అమరవీరుల త్యాగాల సాక్షిగా ఏర్పడ్డ జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందుకు సాగుతుందని ఆ సంఘం అధ్యక్షుడు బొజ్జ మహదేవ్ అన్నారు. దుద్దెడ గ్రామంలోని జాగృతి భవనంలో శనివారము జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ 26వ వార్షికోత్సవం నిర్వహించారు. అంతకు ముందు కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. పాకిస్తాన్తో యుద్ధంలో అసువులు బాసిన సైనికులకు నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. అనంతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే సేవా కార్యక్రమాన్ని కొనసాగించారు. గ్రామంలో ఇటీవల కాలంలో పోలీసు ఉద్యోగం సాదించిన దయ్యాల శ్రావణి ( ఏఆర్ కానిస్టేబుల్ ),ఆరెపల్లి సరిత ( సిఐఎస్ఎఫ్ )కానిస్టేబుల్ అనే ఇద్దరు యువతులను వారి తల్లిదండ్రులతో కలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబంలో పుట్టి పలువురికి ఆదర్శంగా నిలిచిన యువతులిద్దర్నీ అభినందించారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించి గ్రామంలో పలువురికి ఆదర్శంగా నిలిచిన



ఇద్దరినీ క్లబ్బు సభ్యులు ప్రశంసలతో ముంచెత్తారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి బూర్గుల వెంకటరమణ, కోశాధికారి బుస్స శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పబ్బోజు రాజయ్య, సంఘ సభ్యులు వడ్లకొండ శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, పెద్ది శ్రీనివాస్, కాట రమేష్, నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపు పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ కొరడా

**కోహెడ, జూలై 26 (ప్రజా జ్యోతి)**ం కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వచేసిన 70 టన్నుల ఇసుకను టాస్క్ ఫోర్స్ పోలీసులు, కోహెడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన మామిడి లక్ష్మణ్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను డంప్ చేసి, అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నించాడని సమాచారం.నమ్మదగిన సమాచారంతో వెళ్లిన సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కోహెడ పోలీసులు అతని వద్ద ఉన్న ఇసుకను పట్టుకొని కేసు నమోదు చేశారు. కోహెడ ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ బియ్యం, మొరము, మట్టి రవాణా చేసినా లేదా పేకాట, గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగితే వెంటనే సమాచారం



ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. సమాచారం కోసం సంప్రదించవలసిన నంబర్లు:

## రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల టైం టేబుల్‌ను వెంటనే మార్చాలి:

టీఎస్ యుటిఎఫ్



**కల్హే ర్ /నారాయణఖేడ్. జూలై 26. ప్రజా జ్యోతి** టీఎస్ యుటిఎఫ్ (తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ మాట్లాడుతూ..గురుకుల పాఠశాలల్లో అమలులో ఉన్న టైం టేబుల్ విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని కల్గిస్తోందన్నారు. వెంటనే దీనిని మారుస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, నైట్ డ్యూటీ చేసిన ఉపాధ్యాయులు తెల్లవారిన వెంటనే సెలవు తీసుకునే అవకాశం కల్పించాలని పాఠశాలల్లో వార్డెన్ మరియు కేర్ టేకర్ పోస్టులు మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న హెడ్‌మాస్టర్ మరియు సబ్జెక్ట్ టీచర్ల పోస్టులను పదోన్నతుల ద్వారా వెంటనే భర్తీ చేయాలని, బదిలీలతో కూడిన పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నిటిని క్లియర్ చేయాలని, డీఏను ప్రకటించాలని, పి.ఆర్.సి నివేదికను బహిర్గతం చేసి, అమలుకు ప్రభుత్వం చొరవ చూపాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ మండల అధ్యక్షుడు ఏసుదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్, మండల నాయకులు యాదయ్య, సంగయ్య, సిద్ధుస్వామి, విష్ణు, కాంతయ్య, సంజీవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఎల్ ఓ సి చెక్కు అందజేత ,,

ఎ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:**శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన పిట్ల రాధిక అనారోగ్యంతో బాధపడుతున్నందున ముఖ్యమంత్రి సహా నిధి నుంచి 1,10, 000/- (ఒక లక్ష పదివేల రూపాయలు)ఎల్ ఓ సి చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు,ఈ కార్యక్రమంలో శివ్వంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్,శివ్వంపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి.

బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పిలుపు



**రాయపోల్ జూలై 26** ప్రజా జ్యోతిరాయపోల్ మండల లో భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల మండల కార్యశాల సమావేశం బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు మంకిడి స్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గారు కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదన్నారు. గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. గ్రామ స్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదేనని, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోమన్నారు. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని, రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. బిజెపి కేంద్ర ప్రభుత్వమేనన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల, జిల్లా నాయకులు,శక్తికేంద్ర ఇంచార్జీలు, వివిధ మోర్చ అధ్యక్షులు,మండల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల పోల్ మండల ప్రమారీ గోవింద్ రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు నీల స్వామి గణేష్ మాజీ అధ్యక్షులు వెంకట గౌడ్ రాజా గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రం గౌడ్,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జి కార్యకర్తలు మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆభాగ్యులకు డోనేషన్ అండ




**జగదేవపూర్: జూలై 26(ప్రజాజ్యోతి)** మనోభావంతో సహాయహస్తం డోనేషన్ డు పర్ నేషన్ సేవా సంస్థ చేస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలను తెలుసుకొని, మేడ్చల్ వాస్తవ్యులు శ్రీమతి దివ్యసాయి సంతోష్ రెడ్డి దంపతులు సేవా దృక్పథంతో ముందుకు వచ్చారు. జగదేవపూర్ మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన గర్దాస్ చంద్రవమ్మ, కూతురు గర్దాస్ సుగుణ , తమ కుటుంబంలో ఆధారంగా ఉన్న ఏకైక సంతానమైన గర్దాస్ మహాలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో పూర్తిగా నిరాశ్రయులుగా మారారు. జీవనాధారం లేక, పూటగడవడమే కష్టంగా మారిన ఈ కుటుంబానికి డోనేషన్ సంస్థ ద్వారా, శ్రీమతి దివ్యాసంతోష్ రెడ్డి దంపతులు పెద్దమనసుతో ముందుకొచ్చి శనివారం చంద్రమ్మ కుటుంబానికి నిత్యావసర సరుకులు మరియు బ్లాంకెట్లు అందించారు. తిమ్మాపూర్ గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి మానవతా కార్యక్రమాలు అవసరమైన వారికి వెలుగుగా మారాలని" వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డొనేషన్ సంస్థ సభ్యులు నరేష్ రెడ్డి, కనకయ్య, నరసింహ, అజీత్ పాషా మరియు తిమ్మాపురం గ్రామస్తులు న్యాయవాది రామకృష్ణ, శ్రీశైలం, సత్యనారాయణ, కుమార్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

– బిఆర్ఎస్ యూత్ నేత పరశురామ్



**జగదేవపూర్: జూలై 26(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు శనివారం జగదాపూర్ లో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. వృద్ధులకు, దివ్యాంగులకు , వితంతువులకు, చేనేత కార్మికులకు, పింఛన్ పెంచుతామని చెప్పి ఇరవై నెలలు దాటిన పెంచలేదని ఆరోపించారు. అలాగే మహిళలకు నెలకు ఇరవై ఐదు వందలు ఇస్తామని ఇవ్వలేదని, విద్యార్థినిలకు భరోసా ఇస్తామని నేడు ఒక కౌలు రైతుకు కూడా రైతు భరోసా అందించలేదని ఆరోపించారు. దళితులకు అంబేద్కర్ అభయహస్తం కింద స్వయం ఉపాధి కోసం 12లక్షలు ఇస్తామని, నేడు పథకాన్ని యాది చేసిన దఖాలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై నెల దాటుతున్న మత్స్యకారుల ఉపాధి కోసం ఉచిత చేప పిల్లల పంపిణీ చేయలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడడం లేదని మహిళలు ఆరోపిస్తున్న పట్టించుకునే పాపన లేదన్నారు. అలాగే గుంట భూమిలేని ఉపాధి కూలీలకు ఆత్మీయ భరోసా ఇవ్వడం లేదని వాపోయారు. ఇలా ఎన్నో అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు.

## చేగుంటలో భద్రాచల తలంబ్రాలు పంపిణీ చేసిన రామకోటి సంస్థ

తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టమన్న భక్తులు

రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు తెలిపిన భక్త బృందం



**గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 26:** గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులకు భద్రాచలం కళ్యాన తలంబ్రాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం నాడు చేగుంట పట్టణంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం వద్ద భక్తులకు భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ చేశారు రామకోటి సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్ళలేకున్నా ఆ భద్రాచల రామయ్య తలంబ్రాలు అందుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలామో అన్నారు. తలంబ్రాలు ఉచితంగా అందిస్తున్న రామకోటి రామరాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

: ఎక్సైజ్ ఎస్ఐ కిరణ్



ప్రజాజ్యోతి చిన్నకోడూరు 26 మండల పరిధిలోని మాచాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను ఎక్సేంజ్ శాఖ ఎస్సై కిరణ్ నాటారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టిన, పెండ్లి, ఉద్యోగ విరమణ సందర్భాలలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి బాలరాజు ఉపాధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం కిష్టయ్య మల్లేశం వెంకట్ గౌడ్ ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు



**నంగునూరు ( ప్రజా జ్యోతి)** యువత మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ లకు దూరంగా ఉండాలని బానిస కావద్దని రాజగోపాల్పేట ఎ ఎస్సై పోలీస్, సిబ్బంది అన్నారు. మండల పరిధిలో నర్మేట గ్రామంలో శనివారం రోజు గ్రామంలో విసిట్ చేసి కిరాణా షాప్ లలో తనిఖీ చేసి,యువతకు గ్రామస్తులకు గంజాయి, డ్రగ్స్ ,జూదం ,ఆన్లైన్ గేమ్, సైబర్ క్రైమ్ , లోన్ ఆప్ పలు విషయాలపై అవగాహన కల్పించి , ఎవరు కూడా బానిస కావద్దని , అమ్మ వద్దని కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోలీస్ సిబ్బంది రంగారెడ్డి ,యాదవ రెడ్డి రమేష్, మాజీ ఎంపిటిసి శనిగరం,బాబు గ్రామస్తులు పాల్గొన్నారు

# మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పనిచేస్తాం










**నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం**

**ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేస్తా**

**హుస్నాబాద్ లో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తాం**

**నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే ఏడాది అడ్మిషన్లు ప్రారంభయ్యేలా చేస్తాం**

**సర్కార్ బడుల్లో చదవండి.... సైకిల్ ను బహుమతిగా ఇస్తా**

**త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి విద్యార్థులకు 'మోదీ కిట్స్' అందిస్తా**

**బాగా చదవండి... ఉన్నత ఆశయాలకు చేరుకోండి**

**హుస్నాబాద్ సైకిళ్ల పంపిణీలో కేంద్ర మంత్రి బండి సంజయ్**

**హుస్నాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో "మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో హాజరయ్యారు. ఈ సదర్భంగా బండి సంజయ్ కుమార్ కు విద్యార్థులు, స్థానిక నాయకులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. పలువురు విద్యార్థులు బండి సంజయ్ కు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలపడం తోపాటు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు క్రుషి చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం తనవంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు. మోదీ స్పూర్తితో తాను 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందిరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి 'మోదీ కిట్స్' ఇవ్వబోతున్నా. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి క్రుషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తానని అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు క్రుషి చేస్తా అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. "ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి"అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనమన్నారు. ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ఏదో ఒక మంచి పని చేయాలంటూ ప్రధాని మోదీ సూచన చేసిన మేరకు, వారి స్పూర్తితోనే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. నాకు పిల్లలకు సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన రావడానికి కారణాలున్నాయి. నిర్మల్ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ చెట్టుకింద కూలీలు కూర్చున్నరు. వాళ్ల దగ్గరకు పోతే 'రాజకీయ నాయకులు ఓట్ల కోసమే వస్తారు. ఆ తరువాత రారు"అని బదులిచ్చారు. నేను ఓట్ల కోసం రాలేదు మీ సమస్యలు తెలుసుకునేదుకు ఇక్కడికి వచ్చాను"అని అనడంతో "మా సంగతి తరువాత అక్కడున్న పూరిగుడెసె చూడండి. అందులో ఒక పిచ్చోడు ఉన్నడు. ముసలామె ఉంది. వాళ్లు కష్టాల్లో ఉన్నారు.అని అక్కడున్న కూలీలు చెప్పడంతో ఆ గుడెసె వద్దకు పోయి ఆ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న. ఆ ఇంట్లో ఉన్న పిల్లవాడి పేరు రాంచరణ్. వాస్తవానికి అతను పిచ్చోడు కాదు. అతను స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేదు. ఫ్రెండ్స్ అంతా స్కూల్ కు సైకిల్ మీద పోతున్నారట. సైకిలిస్తే స్కూల్ కు పోతానన్నడు. వెంటనే అతనికి సైకిల్ ఇప్పించిన. రెండు, మూడేళ్లు స్కూల్ కు వెళ్లిన రాంచరణ్ మళ్లీ ఈ మధ్యనే పరిస్థితి బాగోలేదని స్కూల్ మానేశారని విన్నా అందుకే వెంటనే మా కోరినట్లు తెలిపారు. వాస్తవానికి రాంచరణ్ కు సైకిల్ ఇచ్చిన తరువాత అతని కళ్లల్లో ఆనందం చూసిన తరువాత ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు ఇప్పించాలనే ఆలోచన వచ్చింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రతిపాదనతో ఆచరణ రూపంలో పెట్టినట్లు, బాలికలను ఎంకరేజ్ చేస్తే ఏ స్తాయికి వెళతారో ఇక్కడున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీలే నిదర్శనం అన్నారు. విద్యార్థులకు మొట్టమొదటి ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఈ సందర్భంగా అందరికీ చెబుతున్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి సైకిల్ ను బహుమతిగా పొందండి. ఇకపై వచ్చే ఏడాది కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తా అన్నారు. నేను ఎంపీగా ఉన్నంత కాలం టెన్త్ చదువుకునే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా అని తెలిపారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి పెదగాలని తెలిపారు. టీచర్ నుండి అనేక ఉద్యోగాలు చేస్తూ కలెక్టర్ గా ఎదిగిన హైమావతి పడిన కష్టం మనకు ఆదర్శం. కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎంపికైన సిద్దిపేట అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. చదువుకోసం అంబేద్కర్ పడ్డ కష్టాలు, అవమానాలు అన్నీ ఇన్నీ కావని వాటిని అధిగమిస్తూ ఏ స్థాయికి ఎదిగారు తెలుసుకోండి. ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ తలరాతను మార్చిన విషయాన్ని తెలుసుకోండి. వారి స్పూర్తితో ఎన్ని కష్టాలు, అవమానాలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అట్లాగే ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు సమాజానికి సాయం చేయాలన్నారు. విద్యారంగ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఎంతో క్రుషి చేస్తోందన్నారు. అందులో భాగంగా యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే ఈ ఒక్క ఏడాదే (2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్ధం చేసుకోవచ్చు అన్నారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గంలో ప్లాస్టిక్ ను నిషేధించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో 'స్టీల్ బ్యాంక్" ను ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఢిల్లీలో మంత్రి పొన్నం నా వద్దకు వచ్చి నవోదయ స్కూల్ ను మంజూరు చేయాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో నవోదయ స్కూల్ మంజూరు చేస్తాం. అట్లాగే ఇద్దరం కలిసి ఈ నియోజకవర్గంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు క్రుషి చేస్తాం అన్నారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తూ మమ్ముల్ని గెలిపించిన హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అతి త్వరలో నర్సరీ నుండి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు క్రుషి చేస్తా అన్నారు. నేను ర్యాంకులకు వ్యతిరేకం నేను కూడా స్తోమత లేదు కిరాయికి తీసుకుని సైకిల్ కొనేవాడిని ఆ బాధ మీకు ఉండకూడదనే ఉద్దేశంతో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు అందించిన సీఎస్సార్ ఫండ్స్ తో ఈ సైకిళ్లను కొని టెన్త్ చదువుకునే విద్యార్థులకు అందజేస్తున్నా అన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. కార్గిల్ అమరవీరుల త్యాగాలను కేంద్రం వృధా చేయలేదన్నారు. ఆనాడు వాజ్ పేయి ఈనాడు నరేంద్రమోదీ పాకిస్తాన్ ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించారు. పెహల్గాం దాడుల అనంతరం అన్ని పార్టీల ఎంపీల బృందం అన్ని దేశాలకు వెళ్లి పాకిస్తాన్ కుట్రలను ప్రపంచానికి బట్టబయలు చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. పిల్లలు తెల్ల పేపర్ లాంటి వాళ్లు రాగద్వేషాలుండవని అట్లాంటి వాళ్లకు మనం ఏం నేర్పిస్తే అది నేర్చుకుంటారన్నారు. అట్లాంటి విద్యార్థులను ఉన్నత ఆశయాలు నెరవేర్చుకునే దిశగా తీర్చిదిద్దాలన్నారు. పెద్దలపట్ల గౌరవభావాన్ని పెంపొందించాలన్నారు. పాజిటివ్ మైండ్ తో మెలిగేలా చేయాలని తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దన్నారు. వాళ్లు ఉన్నతంగా ఎదిగేందుకు, వాళ్లు ఏ రంగాన్ని ఎంచుకుంటే ఆ రంగంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.